బాల విజ్ఞానం

వేడి అంటే ఏమిటి?

ఎండాకాలంలో వేడిగా ఉంటుంది, మనం వినూత కుంటాం చలికాలం చలిగా ఉంటుంది; మనం కప్పుకుంటాం వేడి అనేది ఏమిటి?

నిప్పు వేడిగా ఉంటుంది అందుకే, నడిశీతాకాలంలో భోగిమంటలు వేసి దానిచుట్టూ కూచుంటారు చలి వేసేటప్పుడు మంటకు దగ్గరగా కూచుంటే హాయిగా సుఖంగా ఉంటుంది మాటనుంచి మనకు వేడి లభిస్తుంది. వేడిలోపించినప్పుడు చలి అనిపిస్తుంది కాని చలి అంటూ వేరే ఒక పదార్థంలేదు "వెలుగులేక పోవుటయే చీకటి అయినట్టుగా!

ఒక వస్తువు మనకు వేడి అనిపించినా, చలి అనిపించినా దానిక్కారణం సగం మనలోనే ఉంది మనం ఎత్తగలవస్తువులు తేలిక అనిపిస్తాయనీ, ఎత్తలేని వస్తువులు బరువనిపిస్తాయనీ అనుకున్నామే, అదేమో స్తరుగామన ధర్మంగా ఉండే వేడి కంటె ఎక్కువవేడిగా ఉండే వస్తువులు మనకు వేడిగా తోస్తాయి, తక్కువ వేడిగా ఉండే వస్తువులు చల్లగా తోస్తాయి వేసవి కాలంలో చెప్పులు లేకుండా రోడ్డుమీద డిస్తే కాళ్లు కాలుతాయి శీతాకాలం చన్నీళ్ళు అలా కాక, ప్రేక్షకులంతా కూడా ఆలాగే వెనక్కూ, ముందుకూ పక్కలకూ కదులుతూ నృత్యం చేయడలిస్తే ఏమవుతుంది అందరికీ అంత చోటూ కావాలి అంటే 2500 మంది నిలబడే చోట 50 మంది నృత్యం చెయ్యటానికి మాత్రమే సరిపోతుంది వస్తువులోని అణువులు ఒక విధంగా నృత్యంచేస్తున్నాయి, మామూలు నృత్యాగాళ్ళ లాగా ముందుకూ, వెనక్కూ, పక్కలకూ మాత్రమే గాక పైకీ - కిందకీ కూడా నృత్యం చేస్తున్నాయి

అణువుల నృత్యమే — కదలికే — వేడికి కొలతబద్ధ నీడను వుండే గడ్డపారను జాస్సేపు ఎండలో వుంచాం అది వేడెక్కింది అంటే ఏం జరిగిందన్న మాట? ఆ గడ్డపారలోని అణువులకదలిక హెచ్చిందన్నమాట కదలిక హెచ్చిన కొద్దీ అణువులు ఒకదానినొకటి కొంచెం దూరంగా జరుగుతాయి.

అందుకే వేడినల్ల వస్తువుల పరిమాణం పెరుగుతుంది ఈ సంగతి మీరు యిదివరకే విని వుండాలి మీ ఇంటికి నేతివాడు వస్తాడు నేతి డబ్బాను వేచ్చజేస్తే కరుగుతుంది దాన్ని అలాగే కాగబెస్తే ఇగిరి వాయు రూపం పొందుతుంది. మంచుగడ్డా, నీరూ, నీటి ఆవిరీ — ఇవి నీటియొక్క మూడు స్థితులు.

మంచుగడ్డలు ఉండే నీటి అణువులు అతిదూరం కదలవు కాని వేడి అందించి వాటి కదలికను పెంచినట్టయితే వాటి నృత్యంలో మార్పువస్తుంది. సినిమాలలో నృత్యాలు చేసే వాళ్లు అప్పుడప్పుడూ ఒక జట్టు మధ్యగా యింకొకజట్టు దూరి పోవటం మీరు చూశారుగదా నీటిలోఉండే అణువుల కదలిక ఆలాటినృత్యంగావరిణమిస్తుంది ఘన పదార్థాలలో ఉండే అణువులు ఒక నియమిత చలనంలోనే కదలుతాయి ద్రవ పదార్థాలలో ఉండేవి అలా ఉండక ఒకదాని పక్కగా ఒకటి తోసుకుని స్వేచ్ఛగా తిరుగుతాయి కాని అవి ఆటే దూరంవెళ్ళవు, తమ ఆవరణను అంటిపెట్టుకునే తిరుగుతాయి

వాయు స్థితిలో అణువులు తమ ఆవరణను కట్టుబడిఉండవు తుపాకి చప్పుడు విని చెల్లా చెదురుగా పారిపోయే పక్షుల లాగా అవి ప్రవర్తిస్తాయి ఘన పదార్థాలను ఎక్కడ ఉంచినా వాటి స్వరూపం మారదు ద్రవ పదార్థాలను నిలిపి ఉంచాలంటే ఎదులోనైనా పాత్రయ్యాలి వాటికి పాత్రలు విధిగా కావాలి మనం తాగే నీళ్ళను బిందెలోనూ, చెంబులలోనూ పోసుకుంటాం గాని, బియ్యం పోసినట్టు పట్టింట రాసిపోసి ఉంచలేం ఇక వాయు పదార్థాలను సామాన్యస్థితిలో ఏ పాత్రలలోనూ ఉంచలేం వాయుపదార్థాలను నిలవచేయాలంటే బలమైన సిలిండర్లలో ఎంతో పీడితిలో నిలవచేయాలి సోడా తయారుచేసేవాళ్ళు పుపయోగించే గాస్ సిలిండర్లు మీరు చూసేవుంటారు అదే విధంగా ఆస్పత్రులలో ప్రాణ వాయువును సిలిండర్లలో బంధించివుంచి అపాయస్థితిలోరోగులకు పుపయోగిస్తారు పరిశ్రమలలో అనేక రకాల గ్యాసు అవసరం వాటన్నిటినీ యిలాగే సిలిండర్లలో బంధించి వుంచుతారు.

తోక తెగిన నక్క

చిగురుపాటి అమరయ్య

నక్క మిక్కిలి జిత్తులమారి జంతువు దాని కపటోపాయాలను గురించి మనకెన్నో కథలు తెలుసునాని, నక్క ఎంత ఎత్తులుపూరిదైనా మృగరాజైన సింహం, పెద్దపులుల బారినుండి ప్రాణం కాపాడుకోలేక పోయింది ఇలా ఎవరికి వారుగా వుండుట మంచిదికాదని భావించి నక్కలన్నీ ఓ సంఘంగా ఏర్పడి, తమలో ఒక నక్కని నాయకునిగా ఎన్నుకొన్నాయి

నాయకుడైన నక్క చలాకీగానే వుంది తనతోటి నాళ్ళందరిని సభకు మార్గాన్ని దిపి, వాటి అభివృద్ధికి తోడ్పడుతూనే వుంది అయితే, పతిరోజూ నాయకుడైన నక్క అడవిదారులోవున్న కొన్ని ఆకులు పుతలుపు కడిని తనతోకతోతీసి, అందు పూజారివుంచిన పండ్లు ఫలహారం మెక్కి పోసాగింది దొరుకుట్టు కోవాలని ఓరోజు పూజారి తిపుకేసి, పీచమాలన జాగాడు ఇంతలా నక్కవచ్చి మామూలుగా ఎప్పుడు లేనిది ఎంచి తనతోకతో కడితీయ నారంభించింది ఇదిగూచిన పూజారి నక్కతోకను గట్టిగా పట్టుకొన్నాడు నక్క భయంతో ముందుకు గుంజాలోసాగింది ఇలాగుంజాలోసుటలా దానితోక పూర్తిగా తెగి ముదుకు పడి తేలింది, "క్రకుచ్ఛందుడా" అని జారిపోయింది

మర్నాడు, తమ నాయకునికోతోక లేకపోవుట మిగతా నక్కలన్నింటికి ఆశ్చర్యం కల్గించింది కొన్ని నక్కలు తోకేదని అడిగాయి జిత్తులమారి నక్క తనతోటి నక్కలన్నింటిని సమావేశపరచి, "సోదరులారా, నాకు తోకలేకపోవుటలో వింతలేదు అది మనకు నిరుపయోగం తోకతో నాలి పీల్చలేము, వాసన చూడలేము, బరువు లెత్తలేము కక్రువుల బారినుండి రక్షించుకోలేము గనుక, ఇంత నిరుపయోగమైన మీ తోకలను గూడ ఖండించుకొనుడని చెప్పింది వెంటనే ఒక మనుగులనక్కలేది, "మిత్రులారా, మోసపోకండి తోకలేనే మనకాపోర మైన పీతలను పట్టలేము నూళ్ళంగా ఈ కలను తొలుగొనుటకు తోక ఎంతయో అవసరము వంచకుణ్ణి శిక్షించండి" అని అరిచి, నక్కలన్నియూ కలబలంతో, తమను మోసగించిన నాయకుని శిక్షించ బూనాయి తోక లేనినక్క ప్రాణాలు దక్కించుకొని పారిపోయింది

అందుకే ఎవడైనా ఓ పెద్దపని చేయుచున్న, ఇతరుని పుగొల్పి నపుడు మనపెద్దలు "ఒరేవాడు తోక లేనిన నక్క వాడి మాటలుకాని, చెడిపోకురా" అని హెచ్చరిస్తూవుంటారు తెలుగులో పుపయోగించబడే "తోక లేనిన నక్క" అను సామెతకు అర్థమిది కనుక ఇటువంటి తోక లేనిన నక్కలు మీకనూడ ఏకేవో బోధించటానికి తస్తూవుంటారు వారిని పెట్టి వుండండి జాగ్రత్త!

సవరణ

14 12-58 'విశాలాంధ్ర'లో బాల విజ్ఞానం శీర్షిక క్రింద "మూలబ్రాహ్మణులు" అనే వ్యాసంలో నాల్గవ పంక్తిలోండి ఇలా చదువుకోవాలి "దూరతూచే బాటాలో గుండు ఆధారానికి దూరంగా ఉంటుంది దూరి పెట్టేకట్ట దగ్గరగా వుంటుంది"

స్వీకారం

మహీ మానవుడా
రచయిత శ్రీ కె వి నాగయ్య
వెల 0-6-0
ప్రతులకు
జనసాహితి, బోస్‌రోడ్, సికింద్రాబాద్

బొమ్మలపెళ్లి

"రాణా"

[కొందరాడపిల్లలూ పూతోటలోనికి రకరకాల బొమ్మలను చేతబట్టుకొని వస్తూంటారు వారి వెంట 'చిట్టి' అనే చిన్నపిల్లవాడు వట్టి చేతులతో వస్తూంటాడు అందరు తోట మధ్యకు వెళతారు]

జలజ [ఒకచెట్టు కిందకి ముందుగా వెళ్ళి]
—బిందిరరండి!
చరచర రండి!!
బొమ్మలపెళ్లి చేయుదమండి
చక్కని వారికి
చక్కెర కేళికి
మక్కువతోడ పెళ్ళి చేయుదం
సుందర్లు అందాలతోటలో
అటుచూడు, ఇటుచూడు
చిరుమల్లె మరుమల్లె
వెల్లుపూ పొదలు
జాజి విరజాజులు
సంపంగి మొగ్గలు
మందార - చేమంతి
పూబంతి మొక్కలు
మొగలి గులాబీలు
పొన్న పొగడపూలు
చూతమ్ములు-పారిజాతంపు
చెట్లతో - చల్లని నీడలతో
చూడ ముచ్చటగుంది
ఇచ్చోటనే మనము
పెళ్ళిళ్ళు చేయుదం!

వనజ [బొమ్మనెత్తి చూపి]
అబ్బో అమ్మో! ఎన్నో బొమ్మలు!!
అంకాలాలికే పనిడికొమ్మలు
వెలుగ మీవలుల
మనకవారి బొమ్మలు
వయసు వచ్చిన వధువులు పువ్వులు
పెళ్ళిళ్ళకు సరిపోయెడి కన్యలు
ఎవరెవరికి పెళ్ళిళ్లు చేద్దాం?
ఆలోచించండి త్వరగా మీరే
చెప్పండి?

జలజ మందుగ నాదొక మాటుంది
వచ్చని యాకుల
బొమ్మలు దెచ్చి -
మంచ్చుచెప బంతిరి కేద్దాం..
బొమ్మలజాతి రోయిలమ్మ
కూర్చో కన్తుంది
కిమ్మని పాటలు వినిపిస్తుంది

సుందర్లు, పూలపెళ్ళలతో
పల్లకి కట్టి పాన్పులు చేయుదము
లేపెల కోసం తుమ్మెదమ్మా
ఝుమ్మని వస్తుంది
కమ్మని రాగం తీసుంది

అందరూ [సవ్వడిలో]
ఛలే ఛలే! ఇక సరేసరే!!
అందర వెంటనే పదండి పోదం
త్వరగా బొమ్మలు బయలుదీసి
పందిరి వివ వివ పట్టేద్దాం
మూడుముళ్ళు! పెళ్ళిమహూర్తం!
పదండి పదండి త్వరపడదాం?

చిట్టి [జలజతో]
అక్కాయ్! ఇప్పుడు
ఇంటికెళ్లి చిట్టికాలో వస్తాను
వచ్చేటప్పుడు చక్కెరకేళిల
సంచిని దెస్తాను
నిన్నటివలెనే మనమందరము
విందుకు తిందాము?

జలజ ఛలేకమ్మడు
మా తమ్ముడూ!!
ఛలేకుర్తు జేసాడు
పో పో చిట్టీ వేళయిపోయె
సంచిని తే పో పో -మనపార్టం
మించిపోకముందే

[చిట్టి ఒక్క బిగువున పరుగు దీస్తాడు - కొందరు తలకొక దారికి వెళ్ళి బొమ్మలుదెచ్చి పందిరి వేసుంటారు]

సుందర్లు రానీయండి వేళయిపోయె
త్వరగ చేయుదము
రాజుగారికొక బొమ్మను గట్టి
రాణిని చేయుదము
ఇద్దరి మూలేగిద్దాము

జలజ రాజు-రాణీ యిప్పుడు లేరట
వారికి పెళ్ళాడుకలే
రాజపుత్రుడా మనపై జూపి
మరమాటలు వినక
పెళ్ళి చేసినా - ఫలితం శూన్యం
ఆలోచించండి త్వరగా
మీరే చెప్పండి?

వనజ పేద పిల్లకు - పోకిరివానికి
జత కట్టుదమా చెల్లీ?
మురికి చీరలు
పాడా రవికలు
కిరాణాలేదేమో?
పూలదండలు
పసుపు కుంకుమ
కేరు చుక్కబొట్టూ
కన్నని ముక్కుకు
చక్కని కత్తు
నడిలో బంగరు పురుడు
చిన్ని చిన్నని చక్కని పొమ్ములు
అన్నీ యిన్నీ అలంకరించి
గొప్పగొప్పగా పేదపిల్లకు
పెళ్ళి చేయుదం రండీ?
ఛలే పుంటదీ పెళ్ళి!

జలజ పిచ్చిపిచ్చిగ పేదపిల్లకి
పోళ్ళను చేయుదమే వనజా!
ఇల్లూ వాకిలి - మూడూ గుడ్డా
చేతినిండా పని పుంటే
పేద పిల్లకును అందం రాదా?
అందరికలెలే సుందరి కాదా?
కన్నుల కింపగు అన్నుల మిన్నుల
పూరిగొంబల్లో కలదు గదా?
పోకిరి వానికి - పేదపిల్లకు
పెళ్ళి గిళ్ళి వొద్దు
లోపం వస్తే కత్తులు దూసి
కలకలు గొంతును కోస్తాడూ
పోకిరి మనము మారిందా?
వానికి పెళ్లెందుకులే!!

సుందర్లు డబ్బులున్న కారభ్యాయులకు
నిరుపేదల అమ్మాయిలకు
అన్నంపెట్టి పెళ్ళిళ్ళు చేస్తే
పేదతనం పటుమాయ మౌతది
అందరు కలిసి బాగ
బ్రతకరా? . మీరంతా
యేమంటారు?

జలజ. కలవారడిగే కట్నపుమాటా
పేదవాళ్ళ కెక్కడిది?
వందల వేల లక్షలిచ్చినా
కొండనుండి దిగిరాదు గదా?
సిరిగల వాడుల కరకట్నాలకు
వారలు నాచుకు పూచంటే!
నయాపైసలు లేని పేదలు
ధనపడతారా పెళ్ళాడే!!
అంత సుకుమారుడికి పెళ్ళి
ఆలోచించండి మరీ?

వనజ [కోపంగా బొమ్మను తీసికొని]
తేలాగయితే పెళ్ళి గిళ్ళి
బొమ్మలకిష్టము కాదులే
ఈ పెళ్ళిళ్ళకు పెద్దగ నేను
ఉండలేను పెళ్ళిపోతున్నా
[పెళ్ళిపోబోవును]

అందరు [వనజ కడ్డుగా వెళ్ళి]
ఇంతలోనే నీ విరక్తి వచ్చినదే
మేమంతా యేం కావాలి?
గంతలు బొంతలు
చీకుచింతలు ఇప్పటి
పెళ్ళిళ్ళంతాను
త్వరపడబోకే వనజా!
కొంచెం తమాయించుకో
చెబుతాం!!

వనజ ఏదో ఒక్కటి చక్కగా తనకు
బొమ్మల్నిటా పెడకండి
తిర బిర మార్గులు చేయుండి
కాలయాపన - వృథా శ్రమతో
ప్రొద్దులుచ్చడం యెందులకు?

చిట్టి [రెండు చక్కని బొమ్మలను చేబట్టుకొని ఆతురతగ రొప్పుతుంటూవచ్చి వాకి చూపుతూ]
— అక్కాయ్! ఇవిగో
చక్కని బొమ్మలు
ఇంటినుంచి నే దెచ్చా
నీకోసం నాకోసం యిప్పుడే
కొన్నాడు దెచ్చాడు
చూడండమ్మా! ఎంతమంచివో
ఆడకి ఒకటి మగబొమ్మొకటి
ఈ బొమ్మలకి పెళ్ళిచేస్తే
చక్కెరకేళిల్నీ యిసా -
మీ బొమ్మలకు పెళ్ళిచేస్తే
చక్కెరకేళిల్నీ నేనే దింటా!

ల మాదండ్రగారి మే రిజమే
జతపడి వచ్చిన దంపతులు
చిట్టివాడు మా పొట్టివాడు!
మనకట్టివాడు బుజ్జోడు!!
అందం చందం-పొగరు సోయగం
చిందుచున్నవీ బొమ్మల్లో
మనకులు కలిసిన
వధువు - వరుడూ
మనదగ్గరికే వచ్చారా
శుభం శుభమ్మని వైభవంగా
చేయుదమింకా కళ్యాణం

[రెండు బొమ్మలను పూలపల్లకిలో చెట్టి చుట్టూతిరిగి ఊరేగింపుక బయల్దేరా తాం తోటలోని పూల పొదల మధ్యగా నడుస్తూంటారు చెట్లలోని కోయిలమ్మ విపిసూ కూస్తుంటే కుమ్మెదలు, సీతాకోకచిలుకలు అటూయిటూ వారిమీదుగా ఎగిరిపోతుంటవి అందరు ఉత్సాహం]

పెళ్ళి పెళ్ళి బొమ్మలపెళ్ళి!
అందరమనుకొని చేశారు డీ!!
కట్నాలడగని వరునికిని
మనకు నిలిపిన వధువుకు
ప్రేమికులని చేరిడినాము
పెళ్ళి యిరువురికి చేశాము
పీర్లరికి తగాదపడితే,
తరవులు మేమేతీర్చుస్తాం
కొత్తకోడలికి మంగళాలతో
అతయింటికి పంపిస్తాం..
పల్లెటూరిలో - పన్నుబాగాలలో
కలిసిమెలుకవలుకలతోడ
కష్టసుఖాలను తృప్తితో దొరికి
కాపుర భారం మోయగలదు
కర్వంలేదు - దేనికి మొగుడు
మెత్తని మనసుంది - ఈ వధువు
శాంత స్వరూపి - బుద్ధిమంతుడు
ధీరుడు వరుడు గొప్పఅరుగుడు
చదువు సంధ్యలు నేర్చినకారులు
కలభేదము లేచ వారలు
ధనం దరిద్రం తొ గడ్రాసికొని
మనసులు కలిసి యుంటే
యువకులకు
ముచ్చటగ కళ్యాణ వేళం
శుభం కలుగని దీవెనిల్చారా
పెళ్ళి పెళ్ళి బొమ్మల పెళ్ళి
చేశారు డీ! మారండి!!
[అందరూ నిష్క్రమిస్తారు]

తెర

అన్నపూర్ణాపారి 'మాంగల్య బలం'లో రంగారావు, కన్నాంబ, సూర్యకాంతం

చిత్రసమీక్ష

పెళ్లినాటి ప్రమాణాలు

శ్రీపోతన, యోగి వేమన, పెద్దమనుష్యులు, మాయాబజారు లాటి ఉత్తమ శ్రేణికి చెందిన చిత్రాలను నిర్మించిన శ్రీ కె వి రెడ్డిగారు ఆంధ్ర చలన చిత్ర రంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొన్నారు ఆయన తీసినంది బయట పడే ప్రతి ఒక్క చిత్రం ఏదో ఒక విశిష్టతను కలిగివుండగలదనే భావాన్ని సినిమా ప్రేక్షకుల్లో సృష్టించుకొనగలిగారు.

ఈసారి జయంతి పిక్చర్సువారి పతాకంక్రింద ఆయన తీసిన "పెళ్ళినాటి ప్రమాణాలు" వారు ప్రకటించుకొన్నట్లే నవనూతన నిర్మాణంలో నవయువతీ యువకులను ముద్దుగా హెచ్చరించు ముచ్చటైన చిత్రం

నేటి సమాజంలో ఒకరినొకరిని ప్రేమించుకొని, ఆదర్శరీతులైన నవీన పద్ధతుల్లో వివాహమాడిన యువతీ యువకులు మృదుమధురమైన మొదటి రోజులు గడిచిన తరువాత పెళ్ళాడి దేనుకొన్న ప్రమాణాలను వదలు విస్మరించి పెడదారిపట్టడం - ఆయా వారి విద్యావంతులూలైన ఒక యువతి చక్కగా నిర్వహించిన చక్కని పాత్ర ఫలితంగా పాతకు తెచ్చుకొని తిరిగి ఎక్కడ స్థితిలోకి రావడంతో చిత్రంలోని ప్రధానాంశం

చదువుకొని ఉద్యోగంలేనే నవయువకులు చలాకీగానూ, పర్దాగాను వుండటాన్ని అపార్థం చేసుకొని యీ పడిచావాటికి, బహు మతులు ద్వారా వారిని లోబరచుకోవాలని ఉబలాటపడే వెర్రి వెంగళప్పలకు తగిన గుణపాఠాన్ని నేర్పే ఒక ఆధునిక యువతి పాత్రను కడు సమర్థతతో చిత్రించారీ చిత్రంలో శ్రీ రెడ్డిగారు

విశాలాంధ్ర అవతరణ వార్షికోత్సవ సందర్భంలో దివాన్ బహద్దర్ ధీరుసేనరావుగారి యింటిలో ఆంధ్ర మాత ఆరాధనతో చిత్రం ప్రారంభమవుతుంది ధీరుసేనరావుగారు దగ్గరగల ధనవంతులు మిలిటరీ ఆఫీసర్గా పనిచేస్తున్న ప్రతాప్ అనుపేరుగలవాడు అల్లారుముద్దుగా పెంచుతూ పెళ్ళీడుకువచ్చినకుమార్తె ఆయనకుమార్తె విద్యావంతురాలైన ఒక యువతి చక్కగా నిర్వహించిన చక్కని పాత్ర ఫలితంగా పాతకు తెచ్చుకొని తిరిగి ఎక్కడ స్థితిలోకి రావడంతో చిత్రంలోని ప్రధానాంశం

చదువుకొని ఉద్యోగంలేనే నవయువకులు చలాకీగానూ, పర్దాగాను వుండటాన్ని అపార్థం చేసుకొని యీ పడిచావాటికి, బహుమతులు ద్వారా వారిని లోబరచుకోవాలని ఉబలాటపడే వెర్రి వెంగళప్పలకు తగిన గుణపాఠాన్ని నేర్పే ఒక ఆధునిక యువతి పాత్రను కడు సమర్థతతో చిత్రించారీ చిత్రంలో శ్రీ రెడ్డిగారు

విశాలాంధ్ర అవతరణ వార్షికోత్సవ సందర్భంలో దివాన్ బహద్దర్ ధీరుసేనరావుగారి యింటిలో ఆంధ్ర మాత ఆరాధనతో చిత్రం ప్రారంభమవుతుంది ధీరుసేనరావుగారు దగ్గరగల ధనవంతులు మిలిటరీ ఆఫీసర్గా పనిచేస్తున్న ప్రతాప్ అనుపేరుగలవాడు అల్లారుముద్దుగా పెంచుతూ పెళ్ళీడుకువచ్చినకుమార్తె ఆయనకుమార్తె విద్యావంతురాలైన ఒక యువతి దండలు లేవనే కారణంతో వద్దంటూ తన కిష్టంలేకపోయినప్పటికీ కృష్ణరావనే ఒక నవయువకునితో ఉత్కృష్ట ప్రేమవివాహానికి ధీరుసేనరావుగారు అంగీకరిస్తారు కొడుకు ప్రతాప్ కోర్కెపై ఉత్కృష్టపెళ్ళిని కొత్తపద్ధతిలో చేయిస్తాడు

పురోహితునితో సంస్కృతంలో మంత్రాలు చదివించకుండా ఒక నాయకునితో వధూవరులకు తెలిసే టట్లు తెలుగులోనే పెళ్ళిప్రమాణాలు చేయించి కళ్యాణం జరిపించుతారు

ఉత్కృష్ట కృష్ణరావుగా మద్రాసులో పేరే కాపురం పెడతారు పండాగారి "అందాలు, అలంకారాలు" పత్రికలో కృష్ణరావుకు ఉద్యోగం నూతన దంపతుల ఆనందవిహారంలో స్నేహ చక్రం గిర్రున తిరుగుతుంది జాలి ముద్దుల పిల్లలు కలుగుతారు అంతా సవ్యంగానే సాగిపోతుంది.

ఇతనే కృష్ణరావుకు "ప్రేమ గండం" దాపురిస్తుంది తాను ఉద్యోగం, భోగాన్ని పాడుచేసే పరిస్థితి ఏర్పడినప్పటికీ ఆయన తన ధర్మపత్నిని ఏ తరుణ అతనూన పరదాదన్న కారణంతో కృష్ణరావు మనోనిగ్రహాన్ని ఏకోపిధంగా భగ్నపరచాలనే దీక్షపూనింది అందులోనూ ప్రయత్నిస్తుంది దీనికితోడు ఉత్కృష్ట పిల్లలతోనూ, ఇంటివద్దలతోనూ సదా కాలం గడుపుకూ ఆఫీసు పని లో అశ్రద్ధపడనట్టే భర్తకు దగ్గరగా ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని యివ్వలేక అతనిలో అనంతమైన ఎబీలాలను కాటుతుంది ఈ పరిస్థితుల్లో కృష్ణరావు కమలా పెండ్లిళ్ళాటి ప్రమాణాలకు వ్యతిరేకి చెప్పి, రాధాకృష్ణ ప్రేమలోపంలోనూ పడతాడు కాని రాధ కృష్ణరావు మనోనిగ్రహాన్ని పడలించి, పరాభవించాలన్న తన లక్ష్యం నెరవేరడంతో కృష్ణరావు పట్ల తన కేమాత్రం ప్రేమ లేదని ఖచ్చితంగా చెప్పి అతని బుర్రను మరాయిస్తుంది కాంతో కృష్ణరావు తాను పెళ్ళాడు చేసిన ప్రమాణాలను గుర్తు తెచ్చుకొని ఉత్కృష్టని క్షమాపణ కోరుకొంటాడు రాధా-ప్రతాప్‌ల ప్రేమ వివాహంతో సుఖాంతంగా ముగుస్తుంది

కథా గమనానికి కులకోలపాలు, నందా, "అత్తగారు," ప్రేమికులు," ప్రతాప్ పాత్రలు చక్కగా తోడ్పడ్డాయి సంభాషణలు ఆకర్షించినంత ఆస్థాయిలో పాటలు లేకపోయినప్పటికీ మొత్తంమీద ఘనవాలేదు చిత్రంతొలి-మధ్యగా రెండోభాగంలో హాస్యరసం పుట్టి పడుతుంది ప్రధాన పాత్రలను నిర్వహించిన అక్కినేని నాగేశ్వరరావు, జమున, రమణారెడ్డి, రాజబాబు, యస్ వి రంగారావుగార్లు చక్కగా నటించారు. సంగీతాన్ని శ్రీ ఘంటసాల సమకూర్చారు మొదటి భాగం కొంత మందగతిగా నడిచినా, మధ్య మధ్య నృత్యాలవల్ల కొంత విసుగుపుట్టి, రెండోభాగంలో పరుగెత్తింది కథ సాంఘిక ప్రయోజనం గల ఇలాంటి మరో ఉత్తమచిత్రాన్ని ఆంధ్రులకు సమర్పించినందుకు శ్రీ కె వి రెడ్డిగారిని అభినందిస్తున్నాం

— బొమ్మారెడ్డి

రష్యన్ భాషలో హితోపదేశం

"హితోపదేశ" పుస్తకాన్ని కొత్త అనువాదాన్ని బాలసాహిత్య (ప్రభుత్వ) ప్రచురణాలయం (మాస్కో) ప్రకటించింది

"హితోపదేశ" మొదట లభించియున్నటికి వెయ్యేళ్లు దాటింది అయినా ఇప్పటికీ అది మన అభిమానాన్నీ గొంతూపేస్తుంది పాఠకుల కదలింది ఆకర్షించుతూనే వుంది

మంచి మనుషులైన రాజులూ మనకు జీవిత మార్గాన్ని, రాజనీతిని బోధించడానికి విష్ణుశర్మ జ్ఞానాన్ని చెప్పబడిన ఈ భారతీయ నీతికథలు, కల్పనాకథలు, ప్రపంచంలోని పిల్లలందరి ఆస్తిగా మారాయి ఈ కథలు బాగా ఆదరణ పొందాయి ప్రపంచంలోని అనేక భాషలలోకి "హితోపదేశం" అనువదించబడింది సంస్కృతంనుండి రష్యన్ భాషలోకి ఒక అనువాదం 1911-1913 లో ప్రచురించబడింది

ఢిల్లీలోని రాజ్‌ఘాట్ లండ్ పన్నెవారు ప్రచురించిన హిందీ ప్రచురణను ఈ సూచిన రష్యన్ అనువాదం ఆధారం. (ప్రాథమిక, సెకండరీ విద్యార్థుల కోసం ఇప్పటి అనువాదం ఉద్దేశించబడింది అయినప్పటికీ పెద్దవాళ్లకు కూడా చదవడానికి ఆసక్తి కల్గించుతుంది భారతీయ జానపద గాథలలోని అద్భుత ప్రపంచంలో పరిచయం ఏర్పడి ఆనందం పొందుతారు "హితోపదేశం" కథల సంపుటీకరణ కర్త నారాయణ అని చెప్పబడుతున్నా, ఆధునిక "హితోపదేశం" భారతీయ క్రమం ప్రతిభవల్ల జనించిందని చెప్పవచ్చు తరాలు గడచిన కొలదీ ఈ కథలు చాలా మారుతూ వచ్చాయి

ప్రస్తుత అనువాదాన్ని బైలోరస్ ఆర్ కెర్యాగోలాలు చేశారు ఈ కథలను పద్యాలలోకి అనువదించడం కొంత కష్టం అవడంవల్ల కొన్నిటిని గద్యంలోకి అనువదించారు మరి కొన్నిటిని పూర్తిగా వదలివేశారు

ఈ పుస్తకం ఆకర్షణంగా ముద్రించబడింది సుపరిచితుడైన భారతీయ చిత్రకారుడు ముని ఆర్ అచార్యర్ ఈ పుస్తకానికి చిత్రాలు సమకూర్చారు ఈ చిత్రాలు భారతీయ వాతావరణాన్ని ఈ పుస్తకానికి సమకూర్చుతాయి భారతీయ దృశ్యాలు, భారతీయ జానపద కథల పాత్రలూ సోవియట్ పాఠకులకి అర్థమవుతున్నాయి

సోవియట్ బాలబాలికలకు ఈ పుస్తకం చాలా ఆదరణ పొందింది

(టాస్‌నుండి)

మా ప్రతినిధి, డిసెంబరు 15

కొన్ని సంవత్సరాలనుండి మనం కొబ్బరి పుపయోగాలకు సురియాతున్న ఆళ్ళకడ్డ, కిడ్డలూరు, మార్కాపురం తాలూకాల్లో ఈ సంవత్సరం కూడా ఒక్క వరిపంటు మినహా మిగతా ఆహార వ్యాపారపంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నందువలన ఈ ప్రాంతంలో కొత్తగా అప్పులిచ్చి వ్యవసాయం సాగించడానికి ఈ తాలూకాల రైతులకు తోడ్పడడానికి మారుగా చిన్న మొత్తాలు కనూలుచేయు బూనకోవడం సమర్థనీయం కాదని, ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ ఒక తీర్మానంచేసింది